W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



22-3-2026

వరంగల్



06

## వర్ధన్నపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు

పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా వర్ధన్నపేట పట్టణంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక ప్రార్థనల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్  నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



05

## పదవులు కాదు పార్టీ సిద్ధాంతాలే ముఖ్యం

వరంగల్ జిల్లా గిర్మాజీపేట లో 28వ డివిజన్ కార్పొరేటర్ గందే కల్పన అధ్యక్షతన గుజరాత్ సమాజ్ భవన్లో దీన్ దయాళ్ ప్రశిక్షణ అభియాన్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



07

## ఘనంగా రంజాన్

గ్రేటర్ వరంగల్ నగరంలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పవిత్ర మాసం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు (తారావీహ్), ఇఫ్తార్ విందులతో నగరంలోని మసీదులు, పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మండి బజార్, ఉర్సు కరీమాబాద్, ఫోర్ట్ రోడ్డు, ఎల్బీనగర్, సుబేదారి, బొక్కల గడ్డ, కాజీపేట దర్గా లతో పాటు పలు  ప్రాంతాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



## ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం

తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ, హనుమ కొండ జిల్లా, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని  కాకతీయ జూలాజికల్ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు.



# భద్రకాళి దేవాలయ అభివృద్ధికి లైన్ క్లియర్

### మాఢవీధుల నిర్వాసితులకు చేయూత

- డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాలు పంపిణీ
- అభినందనలు తెలిపిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి
- కార్యక్రమంలో  ఎమ్మెల్యే నాయిని, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పేయి





ఓరుగల్లు ఆరాధ్యదైవం భద్రకాళి దేవాలయ అభివృద్ధి కోసం, మాడవీధుల నిర్మాణం నిమిత్తం తమ స్థలాలను స్వచ్ఛందంగా అప్పగించిన 17 నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున శనివారం న్యూ శాయంపేటలోని డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాలను కుడా  కార్యాలయంలో నిర్వహించిన లక్కీ డ్రా ద్వారా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ కలెక్టర్ కుడా వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పేయి తో కలిసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా  కలెక్టర్ ఛాహత్ బాజ్ పేయి  లక్కీడ్రా ద్వారా పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేశారు.

- మహా, వరంగల్ బ్యూరో

06

మహా పత్రిక
ANN తెలుగు

# ఘనంగా రంజాన్ వేడుకలు

**ప్రత్యేక ప్రార్థనలతో మసీదులు, ఈద్గాల్లో ఆధ్యాత్మిక శోభ**

**పాల్గొన్న మంత్రి, మేయర్, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు**







**మహా వరంగల్ బ్యూరో:** గ్రేటర్ వరంగల్ నగరంలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పవిత్ర మాసం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు (తారావీహ్), ఇఫ్తార్ విందులతో నగరంలోని మసీదులు, పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మండి బజార్, ఉర్సు కరీమాబాద్, ఫోర్ట్ రోడ్డు, ఎల్బీనగర్, సుబేదారి, బొక్కల గడ్డ, కాజీపేట దర్గా లతో పాటు పలు ప్రాంతాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దీంతోపాటు కులమతాలకు అతీతంగా ప్రత్యేక హలీం స్టాల్స్ వద్ద ఆయా ప్రాంతాల ప్రజలతో సందడి నెలకొంది.

## నగరంలో హలీం సందడి..

వరంగల్ లోని మండి బజార్ లోని ఖుర్షీద్, తయ్యూబ్ హోటల్స్ తో పాటు హనుమకొండ లోని రాయపుర, నయీమ్ నగర్, కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఉన్నటు వంటి ప్రసిద్ధ ప్రదేశాలలో ప్రత్యేక హలీం తో పాటు హరీస్ స్టాల్స్ ఏర్పాటు చేయబడ్డాయి, ఇవి ఆహార ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

## ప్రత్యేక ఏర్పాట్లు...

రంజాన్ సందర్భంగా ముస్లింలకు ప్రభుత్వం తరపున "ఈద్ కా తోఫా" కిట్లను పంపిణీ చేశారు, ఇది పేద ముస్లింలకు పండుగ ఆనందాన్ని కలిగించింది. వీటితోపాటు దర్గాలు ఈద్గాల వద్ద తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు బల్దియా తో కలిసి  జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

ఇస్లాం మతస్తులు అత్యంత పవిత్రంగా ఆచరించే రంజాన్ వేడుకలను ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన పలు ప్రార్థనల్లో రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. మట్టేవాడ, ఎల్బీ నగర్, ఖిలా వరంగల్ ప్రాంతాల ఈద్గాల్లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పవిత్ర రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరించి ఆధ్యాత్మికతతో పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి ఈద్గా ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తుందని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. నిన్న ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో ముస్లింల అభివృద్ధికి రూ.3,500 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో ముస్లింలకు విద్య, ఉద్యోగ రంగాల్లో 4 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు, ఇది కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు. దీంతో ముస్లింలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఏర్పడిందని వివరించారు. ఈ సందర్భంగా తమ నియోజకవర్గం వ్యాప్తంగా ఈద్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులను కేటాయించినట్లు వివరించారు. మట్టేవాడ ఈద్గా, ఖిలా వరంగల్ ఈద్గా లకు అభివృద్ధికి చెరొక రూ.1 కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అలాగే ఎల్బీ నగర్ ఈద్గా అభివృద్ధికి రూ.60 లక్షల రూపాయిలు,చింతల్ ఈద్గా అభివృద్ధికి రూ.40 లక్షలు రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. ముస్లిం సోదరుల సంక్షేమార్ధం 400 కుట్టు మిషన్ యంత్రాలను పంపిణీ చేయడంతో పాటు, రంజాన్ తోఫా కింద 3,500 కిట్లను పంపిణీ చేశామన్నారు. రంజాన్ వేడుకలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని, సమాజంలో ఐక్యతను మరింత బల పరుస్తాయని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ గుండు సుధారాణి, ముస్లిం మత పెద్దలు, కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి , ఫుర్కాన్, బాల్నె సురేష్, ముష్కమల్ల అరుణ సుధాకర్, పల్లం పద్మ రవి, భోగి సువర్ణ సురేష్, కంటెస్టెడ్ కార్పొరేటర్  సయ్యద్ వసీం, కాంగ్రెస్ సీనియర్ నేతలు మీసాల ప్రకాష్, కత్తెర శాల వేణుమాధవ్, కోడం శివకృష్ణ, కె శ్రీధర్, నాయకులు మబ్బు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.





## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ జిల్లా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కాజీపేట 63 వ డివిజన్ లోని ఈద్గా మైదానం, 6 వ డివిజన్ పరిధిలోని బొక్కలగడ్డ ఈద్గా మైదానాలలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో  వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసం సహనం, దానధర్మాలు, సోదరభావానికి ప్రతీక అని పేర్కొంటూ, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు. ముస్లిం సోదరుల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ప్రతి వర్గానికి సమాన న్యాయం అందించే దిశగా  ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు.

మహా పత్రిక
ANN తెలుగు

# నన్నపునేనికి ఆత్మీయ పలకరింపులు

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని







**మహా వరంగల్ బ్యూరో:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ముస్లిం మత పెద్దలు, ఆయా డివిజన్ల నాయకుల నివాసాల్లో జరిగిన రంజాన్ వేడుకల్లో భాగంగా ఏర్పాటుచేసిన తేనేటి విందు కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరు కాగా ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నాయకులు ఆయనకు ఆత్మీయంగా పలకరించి ఘన స్వాగతం పలుకగా వారిని నన్నపునేని నరేందర్ పేరుపేరునా ఆత్మీయంగా పలకరిస్తూ వారికి వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నరేందర్ ఉర్సు దర్గా పిఠాధిపతి హాజ్రాత్ సాయిద్ షా అలీ ఖాద్రి ఉబైద్ బాబా సాహెబ్ నివాసానికి వెళ్లి తేనేటి విందులో పాల్గొని ఈద్ ముబారక్ తెలిపారు. అలాగే కమల్ పాష గడీ లోని సోహెబ్ బాబా కు ఈద్ ముబారక్ తెలిపారు. వీరితోపాటు ఓ సిటీ లోనీ మైనారిటీ నాయకులు మహమ్మద్ మొయినుద్దీన్ నివాసంలో ఏర్పాటు చేసిన తేనెటి విందు కార్యక్రమానికి, అలాగే 21వ డివిజన్ మైనారిటీ నాయకులు సయ్యద్ ఇబ్రహీం నివాసంలో ఏర్పాటు చేసిన తేనెటి విందు కార్యక్రమాలకు హాజరై వారికి వారి కుటుంబ సభ్యులకు ఈద్ ముబారక్ తెలియజేశారు. అనంతరం పలు డివిజన్లలో ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నాయకులు ఏర్పాటుచేసిన తేనేటి విందు కార్యక్రమాలకు నన్నపునేని నరేందర్ హాజరై వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మైనార్టీ నాయకులు, ముఖ్య నాయకులు మోడెం ప్రవీణ్, బైరి వంశీ, తో పాటు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# ప్రమాదపు అంచులో ప్రధాన రహదారి

## నడిరోడ్డు పై గొయ్యిని తవ్వారు వదిలేసారు | నెలలు గడుస్తున్న పట్టించుకోని సంబంధిత అధికారులు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ ప్రధాన రహదారి పై రోజు భారీ వాహనాలతో పాటు కొన్ని వందల కొద్ది వాహనాలు ఆయా ప్రాంతాలకు వెళుతుంటాయి. ఈ ప్రధాన రహదారి పై కొన్ని నెలల క్రితం మంచినీటి పైప్ లైన్ లీకేజీ కారణంగా రోడ్డును తవ్వి మరమ్మత్తులు చేశారు. కానీ మరమ్మతులు చేసిన చోట పెద్ద గొయ్యిగా ఏర్పడి రహదారి ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ మరమ్మత్తులు చేసి చేతులు దులుపుకున్నారు. మరమ్మతులు చేసిన చోట రోడ్డు పై గొయ్యిని అలాగే వదిలేసి చుట్టూ తాత్కాలిక భారీ బారికేడ్లు పెట్టారు. ఈ గొయ్యి ఎంజీఎం జంక్షన్ సమీపం నుంచి ఎంజీఎం ప్రధాన గేటు ఎదురుగా ఉన్న ప్రధాన రోడ్డు పై ఉండడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెలలు గడుస్తున్న బల్దియా అధికారులు, ఆర్ఓబి అధికారులు తాత్కాలికంగా బారికేడ్లు ఏర్పాటు చేసి నెట్టుకొస్తున్నారు కానీ సమస్యకు శాశ్వత పరిష్కారం మాత్రం చూపడం లేదని ప్రజలు, వాహనదారులు మండి పడుతున్నారు. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రోడ్డు ఇలా దుర్భర స్థితిలో ఉండటం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రోడ్డుపై గొయ్యి ఏర్పడడంతో ఇక్కడ వాహనదారులు వాహనాలను నడపాలంటే భయాందోళన చెందుతున్నారు. కొన్నిసార్లు ఇక్కడ వాహనాలు ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయని వాహనదారులు చెబుతున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇన్ని నెలలు గడుస్తున్న స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు కోట్లు ఖర్చు చేస్తూ అభివృద్ధి పేరుతో ప్రచారం చేస్తారు కానీ ప్రధాన రహదారి ఈ స్థితిలో ఉండటం ఏమిటి?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, మేయర్ తో పాటు ప్రజా ప్రతినిధులు కూడా ప్రతిరోజూ ఇదే మార్గంలో ప్రయాణిస్తున్నప్పటికీ సమస్య పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని




ఇప్పటికైనా మేయర్, సంబంధిత అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలే ముఖ్యమని భావించి వెంటనే రోడ్డు మరమ్మతులు పూర్తి చేయాలని స్థానికులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## బలహీనవర్గాలను మరోసారి మోసం చేసిన రేవంత్ సర్కార్.. రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కె మురళీ మనోహర్




**హన్మకొండ మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లో 56 శాతం ఉన్న బీసీలకి 3.8 శాతం నిధులను కేటాయించి బలహీనవర్గాలను రేవంత్ సర్కార్ మరొకసారి మోసం చేసిందని బిసి సబ్ ప్లాన్ సాధన కమిటీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కె. మురళీ మనోహర్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకి తక్కువ నిధులు కేటాయించినందుకు నిరసనగా ఏకశిలా పార్కు నుండి అమరవీరుల స్తూపం వరకు బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీని ఉద్దేశించి ప్రొఫెసర్ కె. మురళీ మనోహర్ మాట్లాడుతూ 2026- 27 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి కేవలం 12,511 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించి ప్రభుత్వం బీసీలకి అన్యాయం చేసిందని అభిప్రాయపడ్డారు. ప్రతి బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి 20వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా బీసీలను మోసం చేసిందని అభిప్రాయపడినారు. గత మూడు బడ్జెట్ లలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు నిధులు కేటాయించటం లేదని మండిపడ్డారు. అనంతరం ప్రొఫెసర్ ఎం సారంగపాణి ప్రొఫెసర్ వడ్డే. రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో బీసీలకు తక్కువ నిధులు కేటాయించడమే కాదు కేటాయించిన నిధులను కూడా పూర్తిస్థాయిలో ఖర్చు చేయడం లేదని విమర్శించారు. గత బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి 11,405 కోట్ల రూపాయలను కేటాయించి 3000 కోట్ల రూపాయలను కూడా ఖర్చు చేయలేదని అభిప్రాయపడినారు. బీసీ నాయకులు బుట్టి శ్యామ్ యాదవ్, ఎదునూరి రాజ మొగిలి, చందా మల్లయ్య మాట్లాడుతూ బడ్జెట్ లో బిసి, ఎంబీసీ కార్పొరేషన్ల కి వివిధ కుల సమాఖ్య ఫెడరేషన్లకి కేటాయిస్తున్న నిధులలో కూడా ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకి అన్యాయం చేస్తుందని విమర్శించారు. బడ్జెట్ నిధుల కేటాయింపులో కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే వైఖరి అనుసరిస్తే భవిష్యత్తులో రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బిసి నాయకులు డాక్టర్ తిరునహరి శేషు దారబోయిన సతీష్, ప్రొఫెసర్. బెనర్జీ, ప్రొఫెసర్ గోపు.సుధాకర్,జిలకర శ్రీనివాస్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు పల్లెబోయిన అశోక్, జిల్లా అధ్యక్షులు సంపత్ పటేల్,దార జనార్దన్ గౌడ్,రాజు, చిన్నాల యశ్వంత్ యాదవ్, వినయ్ చారి, డాక్టర్ కొంగ వీరస్వామి, డాక్టర్ కూరపాటి రమేష్, డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ తండు నాగయ్య, చుంచు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బడ్జెట్ ప్రతులను బీసీ నాయకులు దగ్ధం చేశారు.



# శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి శ్రీకారం

## మంత్రి కొండా సురేఖ

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరంలోని 19వ డివిజన్‌లో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో బల్దియా సాధారణ నిధులతో రూ. 29.70 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న బి టి ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, ధర్మకర్త మోతిలాల్ నాయక్, తో పాటు దాసరి రాజేష్, స్థానిక ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# వైభవంగా వసంత నవరాత్ర మహోత్సవాలు

## శ్రీ భద్రకాళి అమ్మవారికి లక్ష మల్లెపూలతో అర్చన



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహటరీత్సవములు మూడవ రోజుకు చేరుకున్నాయి. మూడవ రోజు కార్యక్రమాలలో శనివారం భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జపహటరీమార్చన అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష మల్లె పూలతో అర్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. ఈ లక్ష పుష్పార్చన కార్యక్రమానికి వరంగల్ ప్రముఖ న్యాయవాది భాస్కరవజ్ఝల పురుషోత్తం-భవానీ దంపతులు దాతలుగా వ్యవహరించారు. శనివారం సెలవుదినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాలయాన్ని సందర్శించిన భక్తులకు సరిపడా ప్రసాదములు, మంచినీటి సౌకర్యం, క్యూలైన్లు తదితర ఏర్పాట్లు ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణకుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, గాండ్ల స్రవంతి, బింగి సతీష్ తదితరులు పర్యవేక్షించారు.

# ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్




**హనుమకొండ మహా:** తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ, హనుమకొండ జిల్లా, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని కాకతీయ జూలాజికల్ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం భాగంగా జిల్లా అటవీ శాఖాధికారి బి. లావణ్య, ఫారెస్ట్ కాంప్లెక్స్, సుబేదారి నుంచి కాకతీయ జూలాజికల్ పార్క్ వరకు నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పర్యావరణ పరిరక్షణపై ప్రాధాన్యతను వివరించారు. అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దాని కోసం అడవులకు వెళ్లాల్సిన అవసరం లేదని, ఇళ్ల పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మట్టి పాత్రల్లో నీరు, ఆహారం ఉంచడం ద్వారా పక్షులు, జీవజాలానికి సహాయ పడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ క్యూరేటర్ బి. మయూరి, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యులు ఇందారం నాగేశ్వర్ రావు, చెలుపూరి శ్యామ్ సుందర్, పిట్టల రవి బాబు, కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిప్పని రాధిక, జిల్లా అటవీ శాఖ సిబ్బంది, జూ పార్క్ సెక్షన్ ఆఫీసర్లు సురిదాస్, శివ కుమార్, బీట్ ఆఫీసర్లు శారద, శ్వేత, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
22-3-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

# వర్ధన్నపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు

## మైనార్టీల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం.. రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు






**మహా వరంగల్ బ్యూరో:** పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా వర్ధన్నపేట పట్టణంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ఈద్–ఉల్–ఫితర్ ప్రత్యేక ప్రార్థనల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు పలువురికి ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా తో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లా డుతూ, క్రమశిక్షణ, దానగుణం, సోదరభా వానికి రంజాన్ పండుగ ప్రతీక అని కొనియా డారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖ శాం తులతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిం చారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి రంజాన్ పండుగ చివరి రోజు పండుగను జరుపుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందంగా గడుపడం సంతోషకరంగా ఉంద న్నారు. ఈద్గాల అభివృద్ధి కోసం నిధులు మం జూరు చేసి వసతులు కల్పించడం జరిగిందన్నారు. మైనార్టీల ఆర్థిక స్వావలంబన దిశగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. రంజాన్ కానుకగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మైనార్టీ వర్గానికి కేటాయించిన నూతన గృహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రకాళి మాడవీధుల నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాల పంపిణీ



**మహా వరంగల్ బ్యూరో:** ఓరుగల్లు ఆరాధ్యదైవం భద్రకాళి దేవాలయ అభివృద్ధి కోసం, మాడవీధుల నిర్మాణం నిమిత్తం తమ స్థలాలను స్వచ్ఛందంగా అప్పగించిన 17 నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున శనివారం న్యూ శాయంపేటలోని డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాలను కుడా కార్యాలయంలో నిర్వహించిన లక్కీ డ్రా ద్వారా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ కలెక్టర్ కుడా వైస్ ఛైర్మన్ చాహత్ బాజ్ పేయి తో కలిసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఛాహత్ బాజ్ పేయి లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి దేవాలయ అభివృద్ధి నగరాభివృద్ధిలో అత్యంత కీలకమని, మాడవీధుల నిర్మాణం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కుటుంబాలకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బాధితులకు తక్షణమే గృహ వసతి కల్పించాలనే పట్టుదలతో ఈ ప్రక్రియను వేగవంతం చేశామని ఆయన పేర్కొన్నారు. మాడవీధుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్వాసిత కుటుంబాలకు ఎటువంటి అన్యాయం జరగకుండా, వారికి మెరుగైన వసతులు కల్పిస్తామని, ఆధ్యాత్మిక నగరిగా వరంగల్‌ను తీర్చిదిద్దడంలో ఇదొక గొప్ప ముందడుగని అన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి సహకరించిన బాధితులకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, కుడా ఆధ్వర్యంలో మాడవీధుల పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడా అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.





# పదవులు కాదు పార్టీ సిద్ధాంతాలే ముఖ్యం

- కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది
- భారతీయుల ఆలోచనలకు మూల స్తంభం పండిట్ దీన్ దయాళ్
- బిజెపి కార్పొరేటర్ గందె కల్పన నవీన్

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా గిర్మాజీపేట లో 28వ డివిజన్ కార్పొరేటర్ గందే కల్పన అధ్యక్షతన గుజరాత్ సమాజ్ భవన్లో దీన్ దయాళ్ ప్రశిక్షణ అభియాన్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గందె కల్పన నవీన్ పార్టీ కార్యకర్తలతో సమావేశమై, పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆదర్శాలను, సిద్ధాంతాలను చర్చించి, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నిరంతర అధ్యయనం సంస్థాగత క్రమశిక్షణ, సమర్థవంతమైన సమాచార మార్పిడి ఎంత కీలకమో కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరిగింది. నిరంతర శ్రమ, సైద్ధాంతిక నిబద్ధతతోనే సంస్థాగత నిర్మాణం మరింత పటిష్టమవుతుందని, బిజెపి యొక్క ప్రధాన సైద్ధాంతిక పునాది పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం. ఇది కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానాలకు భిన్నంగా, మానవుడిని కేంద్రంగా ఉంచుకుని, వ్యక్తిగత సామాజిక శ్రేయస్సును, ఆధ్యాత్మికతను సమన్వయం చేసే స్వదేశీ ఆర్థిక, రాజకీయ నమూనా వంటి అంశాలపై కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, ప్రశిక్షణ అభియాన్ అబ్జర్వర్ కనుకుంట్ల రంజిత్ కుమార్, జిల్లా మాజీ కోశాధికారి కూచన క్రాంతి కుమార్, జిల్లా నాయకులు మాదాసు రాజు, మండల అధ్యక్షులు సీతా నాగరాజు, మండల నాయకులు రామిని సుమన్, జెట్లింగ్ శివ, కొత్తకొండ రాజేష్ తో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# డ్రైనేజీ కాలువల్లో ప్లాస్టిక్ చెత్తాచెదారం వేయవద్దు

## కార్పొరేటర్, హెల్త్ ఆఫీసర్



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరం 33 వ డివిజన్ లోని సాకరాశి కుంట పెద్ద కాలువలో భారీగా సిల్ట్ పేరుకుపోయింది. దీనిపై ఫిర్యాదులు అందడంతో సిల్ట్ చెత్తను కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో జెసిబి తో క్లీన్ చేయించి టిప్పర్ ద్వారా సిల్డ్ చెత్తను నగర శివారుకు తరలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ కాలనీ ప్రజలందరూ పెద్ద కాలువల్లో చెత్త వేయడం ద్వారా నాళాల్లో సిల్డ్ చెత్త ప్లాస్టిక్ నిండిపోవడంతో దీనిని తీయడానికి ఇబ్బందికరంగా మారుతుంది. కాబట్టి ప్రజలందరూ నాలలలో గాని డ్రైనేజీ కాలువలలో గాని చెత్తను వేయకూడదని బల్దియా స్వచ్ఛ ఆటో లకు ప్రతి ఇండ్ల లోని చెత్తను ఇచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజు, జవాన్ జీవన్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# డీసీసీ అధ్యక్షుడి నివాసంలో రంజాన్ వేడుకలు



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా గిర్మాజీపేట లో 28వ డివిజన్ కార్పొరేటర్ గందే కల్పన అధ్యక్షతన గుజరాత్ సమాజ్ భవన్లో దీన్ దయాళ్ ప్రశిక్షణ అభియాన్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గందె కల్పన నవీన్ పార్టీ కార్యకర్తలతో సమావేశమై, పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆదర్శాలను, సిద్ధాంతాలను చర్చించి, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నిరంతర అధ్యయనం సంస్థాగత క్రమశిక్షణ, సమర్థవంతమైన సమాచార మార్పిడి ఎంత కీలకమో కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరిగింది. నిరంతర శ్రమ, సైద్ధాంతిక నిబద్ధతతోనే సంస్థాగత నిర్మాణం మరింత పటిష్టమవుతుందని, బిజెపి యొక్క ప్రధాన సైద్ధాంతిక పునాది పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం. ఇది కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానాలకు భిన్నంగా, మానవుడిని కేంద్రంగా ఉంచుకుని, వ్యక్తిగత సామాజిక శ్రేయస్సును, ఆధ్యాత్మికతను సమన్వయం చేసే స్వదేశీ ఆర్థిక, రాజకీయ నమూనా వంటి అంశాలపై కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, ప్రశిక్షణ అభియాన్ అబ్జర్వర్ కనుకుంట్ల రంజిత్ కుమార్, జిల్లా మాజీ కోశాధికారి కూచన క్రాంతి కుమార్, జిల్లా నాయకులు మాదాసు రాజు, మండల అధ్యక్షులు సీతా నాగరాజు, మండల నాయకులు రామిని సుమన్, జెట్లింగ్ శివ, కొత్తకొండ రాజేష్ తో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









## ఈద్గాలను సందర్శించిన వరంగల్ సీపి

**మహా వరంగల్ బ్యూరో:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం హన్మకొండ వరంగల్ లోని బొక్కల గడ్డ, పోతన నగర్ ఈద్గాలను సందర్శించి రంజాన్ ప్రార్ధనలను సజావుగా జరిగేందుకు పోలీస్ అధికారుల చేపట్టిన భద్రత ఏర్పాట్ల పై పోలీస్ కమిషనర్ స్థానిక ఏ.ఎస్పీ శుభం ప్రకాష్, ఏసీపీ నర్సింహా రావు, ఇన్స్పెక్టర్ లు,ఇతర పోలీస్ అధికారులతో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు సీపి శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర నాయకులు



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు వారి ఇళ్లకు వెళ్లి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు కరీమాబాదు లోని ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా నివాసంలో వారి ఆతిథ్యం స్వీకరించి వారికి వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం బల్దియా డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీం మసూద్ నివాసానికి వారి ఆతిథ్యం కూడా స్వీకరించి వారికి వారి కుటుంబ సభ్యులకు ఈద్ ముబారక్ తెలియజేశారు. అనంతరం తూర్పు నియోజకవర్గం లోని పలు డివిజన్ల పరిధిలో ఉన్న ముస్లిం కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా మమేకమై, వారి ఆనందంలో భాగస్వామ్యులయ్యారు. పార్టీలకు అతీతంగా ప్రదీప్ రావు ఇంటికి రావడం ఎంతో ఆనందంగా ఉందని, మా కుటుంబంలో ఒక సభ్యుడిలా భావిస్తున్నామని ముస్లిం సోదరులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

